
07

# బాధిత మహిళలు, బాలికలకు అండగా భరోసా కేంద్రాలు

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీకి కమిషనరేట్ అధికారులు పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భవనాన్ని ప్రారంభించారు. కేంద్రంలో బాధిత మహిళలు, బాలికలకు సేవలందించేందుకు ఏర్పాటు చేసిన గదులు, సదుపాయాలను పరిశీలించారు.


తెలుగు

# మహా పత్రిక









2-3-2026

వరంగల్



03

# మానవీయ కలెక్టర్ సత్య శారద

## మంత్రి పర్యటనలో ఉన్నా క్షణాల్లో సమస్యకు పరిష్కారం



వరంగల్ జిల్లాలో పరిపాలనలో తనదైన ముద్ర వేసుకుంటూ ముందుకు సాగుతున్న జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మరోసారి పాలనలో మానవీయ కోణాన్ని చాటుకున్నారు.నగరంలో మంత్రి కొండా సురేఖ మట్టేవాడ ఈద్గా వద్ద ఓ అభివృద్ధి కార్యక్రమానికి హాజరైన సందర్భంగా, ఒక మహిళ వరంగల్ జిల్లా కలెక్టర్‌ను కలిసి ఎంజీఎం ఆసుపత్రిలో మందుల కొరతతో పాటు తాము ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. మహిళ సమస్యను విన్న వెంటనే స్పందించిన వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి, ఎంజీఎం ఆసుపత్రి ఆర్ఎంఓకు ఫోన్ చేసి పరిస్థితి వివరాలు తెలుసు కున్నారు.


మహా వరంగల్ బ్యూరో

# మట్టెవాడ అభివృద్ధికి శ్రీకారం

## ఎంజిఎం జంక్షన్‌లో ప్రారంభోత్సవాలు

హాజరైన మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాయిని , మేయర్ సుధారాణి




04

బల్దియా పరిధిలోని 11వ డివిజన్ పోతన నగర్ రోడ్డులో గల మట్టెవాడ ఈద్గా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కు రూ. కోటి రూపాయలతో చేపట్టనున్న పనులకు మంత్రి కొండా సురేఖ తో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి ఆదివారం శంకుస్థాపన చేశారు.


06

# అధైర్య పడకండి అండగా ఉంటా

## వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాజిడి అశోక్ రెడ్డి తండ్రి రాజిడి ఇంద్రసేవరెడ్డి అనారోగ్యంతో మరణించగా విష యం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదివారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## మంచినీటి శుద్ధి కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ మహా:** వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి కేంద్రాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నాయిని విశాల్ ట్రస్ట్, టావంట్ టెక్నాలజీస్, మరియు బాల వికాస్ సంయుక్త ఆధ్వర్యం లో 54వ డివిజన్ పోచమ్మ కుంట, 4వ డివిజన్ జ్యోతి బసు నగర్ ప్రాంతాల్లో ప్లాంట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల మౌలిక అవసరాల్లో తాగునీరు అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీటి కొరత ఉన్నదని గుర్తించి, ప్రైవేట్ సంస్థల సహకారంతో ఈ శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని పరిశుభ్రతను పాటించాలన్నారు. అడిగిన వెంటనే స్పందించి సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చిన టావంట్ టెక్నాలజీస్ మరియు బాల వికాస్ సభ్యులకు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు, తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టావంట్ సంస్థ చైర్మన్ దేవన శేషా రెడ్డి, బాల వికాస్ సంస్థ డైరెక్టర్ షౌరెడ్డి,యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పునరుద్ధరించిన పోలీస్ అతిథి గృహాన్ని
# ప్రారంభించిన డీజీపీ





**హన్మకొండ మహా:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరమ్మతులు చేసి అభివృద్ధి చేసిన పోలీస్ అతిథి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. డిజిపి నీ వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పుష్ప గుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ శాఖ అధికారుల, అతిథుల వసతి సౌకర్యాలను మెరుగు పరచే దిశగా ఈ అతిథి గృహం పునర్నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో రూపొందించిన ఈ అతిథి గృహం భవిష్యత్‌లో శాఖకు మరింత ఉపయోగకరంగా ఉండనుందని డిజిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన డీసీపీ లు అంకిత్ కుమార్, కవిత, శుభం నాగ్, అదనపు డీసీపీ లు రవి, శ్రీనివాస్, సురేష్ కుమార్, తో పాటు ఏసీపీలు ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఊర చెరువు పరిరక్షణకు రూ.4 కోట్లు మంజూరు

- వివేక్ నగర్ కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా
- ప్రజా సేవే నా లక్ష్యం.. రియల్ ఎస్టేట్, కబ్జాల ఆరోపణలు నిరాధారం
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హన్మకొండ మహా:** మొంథా తుఫాన్ ప్రభావంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపురం ఊర చెరువు గట్టు తెగిపోవడంతో వివేక్ నగర్ కాలనీ ముంపు కు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో గృహోపకరణాలు దెబ్బతినగా, కాలనీ శాశ్వత పరిష్కారం దిశగా రిటైనింగ్ వాల్ కోసం రూ. 4 కోట్లలతో నిధులు మంజూరు చేసినందుకు కాలనీవాసులు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుహాజరై కాలనీ లోని శారదాంబ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గోపాలపురం ఊర చెరువు పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయించామన్నారు. భవిష్యత్తులో ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనులు కొనసాగుతున్నాయని తుఫాన్ ప్రభావం, వరదల కారణంగా వర్ధన్నపేట నియోజకవర్గం లో భారీ నష్టం వాటిల్లిందని, ఆ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సీఎం స్వయంగా హన్మకొండకు వచ్చి పలు కాలనీలలో పర్యటించి వరద బాధితులకు ధైర్యం నింపారని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 1/3 నిధులు కేటాయించాలని కోరామని తెలిపారు. వివేక్ నగర్ కాలనీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అధిక నిధులు తీసుకువచ్చామని చెప్పారు. తన పై వస్తున్న రియల్ ఎస్టేట్, కబ్జాలకు తాను దూరమని, అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, వివేక్ కాలనీ అధ్యక్షుడు మర్రి ప్రభాకర్, మహిళా అధ్యక్షురాలు అనిత, కాంగ్రెస్ నాయకులు కందుకూరి పూర్ణచందర్, వివిధ కాలనీల అధ్యక్షులు, డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ మహా:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేటకు చెందిన పోతరబోయిన శివకుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. ఈ నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి శివకుమార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ కష్ట సమయంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.



మహా పత్రిక
ANN తెలుగు



# మానవీయ కలెక్టర్ సత్య శారద

## మంత్రి పర్యటనలో ఉన్నా క్షణాల్లో సమస్యకు పరిష్కారం

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలో పరిపాలనలో తనదైన ముద్ర వేసుకుంటూ ముందుకు సాగుతున్న జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మరోసారి పాలనలో మానవీయ కోణాన్ని చాటుకున్నారు.నగరంలో మంత్రి కొండా సురేఖ మట్టేవాడ ఈద్గా వద్ద ఓ అభివృద్ధి కార్యక్రమానికి హాజరైన సందర్భంగా, ఒక మహిళ వరంగల్ జిల్లా కలెక్టర్ ను కలిసి ఎంజీఎం ఆసుపత్రిలో మందుల కొరతతో పాటు తాము ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు.మహిళ సమస్యను విన్న వెంటనే స్పందించిన వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి, ఎంజీఎం ఆసుపత్రి ఆర్ఎంఓకు ఫోన్ చేసి పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు.అంతేకాకుండా, బాధిత మహిళను వరంగల్ మండల ఎమ్మార్వో శ్రీకాంత్ వాహనంలో పంపించడంతో పాటు తన సీసీని సైతం తోడుగా పంపించి సమస్యకు తక్షణ పరిష్కారం చూపించారు.ఈ సంఘటన పై కలెక్టర్ స్పందించిన తీరును స్థానికులు ప్రశంసిస్తూ, ప్రజల సమస్యల పై ఆమె చూపుతున్న శ్రద్ధకు అభినందనలు తెలిపారు.





## మడికొండలో నూతన పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన డిజిపి

**హన్మకొండ మహా:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిర్వహణలో మడికొండ లోని పోలీస్ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పోలీసు సిబ్బంది సంక్షేమం మరియు వాహనాల నిర్వహణలో సౌలభ్యం కల్పించడం లక్ష్యంగా ఈ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో అత్యాధునిక సదుపాయాల తో ఈ ఫిల్లింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేశామన్నారు. ఇంధన సరఫరాలో పారదర్శకత, సమయ పాలన, మరియు సమర్థవంతమైన నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, సెంట్రల్ జోన్ డీసీపీ లు కవిత,అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ శుభం,అదనపు ఏసీపీ లు సురేష్ కుమార్, శ్రీనివాస్, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, యం. టి. ఏసీపీ అంతయ్య, సురేంద్ర, ఇండియన్ అయిల్ తేరితోరియల్ ఇంచార్జ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీ శక్తి -2026 అవార్డ్ అందుకున్న సాగంటి మంజుల



**హన్మకొండ మహా:** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో విద్యా కళాశాల అధ్యాపకురాలు, కవయిత్రి, గాయని, సామాజిక వేత్త, ప్రముఖ చిత్రకారిణి, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సాగంటి మంజుల కు స్త్రీ శక్తి -2026 విమెన్ పవర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్ ను అందించారు. ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ ప్రముఖ నగరం విజయవాడలోని బాలోత్సవ భవన్ లో జరిగిన మహిళ దినోత్సవ సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు రమావతి మాట్లాడుతూ అధ్యాపకురాలిగా నూతన తరానికి ఉపాధ్యాయులను తయారు చేస్తూ, చిన్నారుల నుండి పెద్దవారి వరకు అందరికీ అందుబాటులో ఉండి, అవసరం ఉన్నవారికి చేతనైన సాయం చేస్తూ, చిత్ర కళా రంగం లో వినూత్న ఒరవడులు సృష్టిస్తూ, స్త్రీలను, స్త్రీ శక్తిని తన కవితాంశం గా ఎంచుకుని అమ్మ భాషలో కవితలు రాస్తూ, తెలుగు భాషకు సేవ చేస్తూ, ఎందరో చిన్నారులను చిత్ర కళా శిక్షణ అందిస్తున్న మంజులకు ఈ అవార్డ్ ఇవ్వడం ఆనందంగా ఉందని కొనియాడారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు, మాస్ట్రో డా. గజల్ శ్రీనివాస్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, ఆంధ్ర ప్రదేశ్ సృజనాత్మకత సాంస్కృతిక కమీషన్ చైర్మన్ పాడపాటి తేజస్వి తదితరులు పాల్గొన్నారు.





# మట్టెవాడ అభివృద్ధికి శ్రీకారం

**ఎంజిఎం జంక్షన్‌లో ప్రారంభోత్సవాలు.. హాజరైన మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి**

**మహా వరంగల్ బ్యూరో:** బల్దియా పరిధిలోని 11 వ డివిజన్ పోతన నగర్ రోడ్డులో గల మట్టెవాడ ఈద్గా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కు రూ. కోటి రూపాయలతో చేపట్టనున్న పనులకు మంత్రి కొండా సురేఖ తో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈద్గా ప్రాంగణంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో మౌలిక వసతుల మెరుగుదల, ప్రహరీ గోడలు, డ్రైనేజ్, లైటింగ్ తదితర సదుపాయాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో నమాజ్ నిర్వహించుకునే నేపథ్యంలో సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.అనంతరం ఎం జీఎం వద్ద గల జంక్షన్ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన సుందరీకరణ పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజ్ పాయ్, వరంగల్ ఎమ్మార్వో శ్రీకాంత్ , స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, డాక్టర్ మసూద్ అహ్మద్ మహమూదీ ఇమామ్ ఖతీబ్ ఈద్గాహ్ మట్టెవాడ, ఈద్గా ప్రెసిడెంట్ మోసిన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల్ నవీన్ రాజ్, సయ్యద్ వసీం, మీసాల ప్రకాష్, కొత్తపల్లి శ్రీనివాస్, కత్తెరశాల వేణుమాధవ్, కురిమిళ్ల సంపత్ కుమార్, మబ్బు ప్రవీణ్ కుమార్, కాంట్రాక్టర్ రాజారావు డివిజన్ అధ్యక్షులు సంగీత్, అధికారులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.






# నగర మేయర్ గుండు సుధారాణి

**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ నగరం లో నీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను పక్కా గా అమలు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధి లోగల మట్టే వాడ వాటర్ ట్యాంక్ లో ఆదివారం మేయర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికం గా తనిఖీలు చేపట్టి నీటి సరఫరా తీరు ను అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఇందుకు అవసరమైన సిబ్బంది తో పాటు సామాగ్రిని అందుబాటు లో ఉంచుకుంటూ నిర్దేశించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం గా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం నీటి సరఫరా విధానాన్ని ప్రత్యక్షం గా తెలుసుకోవడానికి మేయర్ మట్టే వాడ తో పాటు



ఎస్ సి కాలనీ ప్రాంతాల్లో నేరు గా పర్యటించి దెబ్బతిన్న వాల్వ్ లతో పాటు బోర్ వెల్ లకు వెంటనే మరమత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డి ఈ లు సతీష్ మొజామిల్ రవీందర్ వర్క్ ఇన్స్పెక్టర్ కంటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ ఫోటోగ్రాఫర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**హన్మకొండ మహా:** ప్రముఖ పత్రిక ఫోటో గ్రాఫర్ గొట్టె వెంకన్న ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి హనుమకొండ లోని శ్రీ చక్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం సాయంత్రం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకన్న ఆరోగ్యం విషయమైన డాక్టర్స్ తో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్, 4వ డివిజన్ అధ్యక్షులు డా. కంజర్ల మనోజ్ కుమార్ ఉన్నారు.





# ఇందిరమ్మ రాజ్యంలో నెర వేరుతున్న పేదల సొంతింటి కల

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ





మహా వరంగల్ బ్యూరో: వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని జి డబ్ల్యూ సి పరిధిలోని 12, 33వ డివిజన్ల లో ప్రభుత్వ సహకారంతో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. దేశాయిపేట్ తుమ్మలకుంట లబ్ధిదారులైన అడేపు కల్పన ప్రవీణ్ కుమార్ అలాగే పెరకవాడ లోని నరహరిశెట్టి రమాదేవి కుటుంబ సభ్యులకు మంత్రి కొండా సురేఖ నూతన వస్త్రాలు అందజేసి వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం'' అని పేర్కొన్నారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తాం అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కాగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు.



మహా పత్రిక
ANN తెలుగు

# అధైర్య పడకండి అండగా ఉంటా

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాజిడి అశోక్ రెడ్డి తండ్రి రాజిడి ఇంద్రసేవరెడ్డి  అనారోగ్యం తో మరణించగా విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదివారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వర్ధన్నపేట టౌన్ 1వ వార్డు కి చెందిన నాగెల్లి సురేష్ అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. తదనంతరం 10వ వార్డు కి చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 9వ వార్డుకి చెందిన ప్రజా కలం పత్రిక విలేకరి పసునూరి మురళి కుమారునికి ఇటీవల అపెండెక్స్ ఆపరేషన్ కాగా వారి ఇంటికి వెళ్లి అతని పరామర్శించారు. చెన్నారం గ్రామ మాజీ సర్పంచ్ బర్ల బాబు అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా వారి నివాసానికి వెళ్లి ఆయన ను పరామర్శించారు. వర్ధన్నపేట మండల పరిధిలోని వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు  నాళం సుధాకర్ తాడిచెట్టు పై నుంచి క్రింద పడి కాలు విరగగా వారి నివాసానికి వెళ్లి ఆయన పరామర్శించి  మనో ధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శీభారాణి - రాజేందర్, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బాధిత మహిళలు, బాలికలకు అండగా భరోసా కేంద్రాలు

## జనగామలో నూతన భరోసా కేంద్రం ఏర్పాటు.. ప్రారంభించిన తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి

**జనగామ మహా:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీకి కమిషనరేట్ అధికారులు పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భవనాన్ని ప్రారంభించారు. కేంద్రంలో బాధిత మహిళలు, బాలికలకు సేవలందించేందుకు ఏర్పాటు చేసిన గదులు, సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, మహిళలు, బాలికలు లైంగిక వేధింపులు, గృహ హింస వంటి ఘటనలకు గురైనప్పుడు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన, విశ్వసనీయ వాతావరణంలో సమగ్ర సేవలు అందించేందుకే భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కమిషనరేట్ తో పాటు జిల్లా కేంద్రాల్లో భరోసా కేంద్రాల స్థాపన ద్వారా బాధితులకు మానసిక పరామర్శ, పోలీస్ సహాయం, వైద్య సేవలు, న్యాయ సహాయం, సహాయ నిధి తదితర సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.మహిళల భద్రతే భరోసా కేంద్రాల ముఖ్య ఉద్దేశమని డిజిపి తెలిపారు.జనగామ జిల్లా షీ టీం విభాగం ప్రారంభించిన డిజిపీ మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టెందుకు జనగామ పట్టణలో నూతనం షీ టీం ఏర్పాటు చేయడమైందని డిజిపి వెల్లడించారు. మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టెందుకు జనగామ పట్టణలో నూతనం షీ టీం ఏర్పాటు చేయడమైందని డిజిపి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఈస్ట్, సెంట్రల్ జోన్ డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, ఏ. ఎస్పీ శుభంతో పాటు వెస్ట్ జోన్ పరిధిలోని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



